
# పుత్రోత్సాహం



ద్వివేదుల సోమనాథశాస్త్రి

జగన్నాథం గారు మంచి కవి, పండితుడు. ఎన్నో ప్రసిద్ధమయిన కళాశాలల్లో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా పని చేసి, తన వలన ఆ కళాశాలకే ఎంతో గౌరవాన్ని తెచ్చి పెట్టి ఎంతో మంది శిష్యులను తయారు చేశారు. అందులో చాలామంది పెద్ద పెద్ద పదవుల్లో దేశవిదేశాల్లో వున్నారు. వాళ్ళందరూ ఎంతో గర్వంగా జగన్నాథం గారి శిష్యులం అని చెప్పుకుంటూ వుంటారు.

జగన్నాథం గారు రిటైర్ అయి అయిదేళ్లయింది. కొడుకూ, కూతురూ - కూడా అమెరికాలోనే వుంటున్నారు. భార్యాభర్తలిద్దరూ చీకూ చింతా లేకుండా గడిపేస్తున్నారు. అతనికి సమయం గడవదన్న సమస్యే లేనేలేదు! ఎందువల్లనంటే ఎంతోమంది విద్యార్థులూ, కవులూ, రచయితలూ ఇతని అమూల్యమయిన సలహాల కోసం వస్తూనే వుంటారు, ఎప్పుడూ ఏదో ఒక గ్రంథమో, వ్యాసమో రాస్తూనే వుంటారు. సాహితీ సభల్లోనూ సమావేశాల్లోనూ పాల్గొంటూనే వుంటారు. అందువల్ల అతనికా బాధ లేదు. అతని భార్య జగదాంబ కూడా ఏ ఇబ్బందీ లేకుండా

చూసుకుంటోంది.

బయట ఇంత పేరు ప్రఖ్యాతులున్నా యింట్లో మాత్రం ఇతని సాహిత్య వ్యాసంగం ఎవరికీ నచ్చేది కాదు, సరికదా ఎప్పుడూ విమర్శిస్తూనే వుండేవారు. "ఎందుకని ఈ పుస్తకాలు? రాయడమే గాని చదివే వారెవరు? వాటిని అచ్చువేసి, సంపాదించిన డబ్బంతా వృధా చేయడమే తప్పితే ఎవరయినా కొనాలా? ఏమన్నానా? ఇలా చేయబట్టే రిటైర్ అయ్యాక కూడా ఒక స్వంత కొంపంటూ కట్టుకోలేకపోయారు" అని పిల్లలూ, ఆఖరికి భార్య కూడా ఈసడిస్తూ వుంటారు.

ఎవరు ఏమనుకున్నా జగన్నాథం గారు తన ప్రవృత్తిని మానుకోలేదు. అందులో అతనికి తృప్తి, ఆనందం వుంది. దానికి తగ్గ ప్రతిఫలం ధనమూలంగా లేకపోతేనేం? కీర్తి ప్రతిష్ఠలు వచ్చాయి. ఎన్నో ప్రముఖ సంస్థలు, సన్మానాలనూ, సభలనూ జరిపి ఎన్నో పురస్కారాలను బిరుదులనూ ఇచ్చి తమను తాము గౌరవించుకున్నారు.

తను ఎంత కష్టపడి, ఎంత ఖర్చు పెట్టి పెద్ద చదువులు చదివించకపోతే ఈ రోజు పిల్లలిద్దరూ విదేశాలలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడేస్థాయికి వచ్చారు?...కాని...ఈ సంగతి వాళ్లు ఏనాడూ ఆలోచించరు. ఎంతసేపూ ఆస్తి కూడబెట్టి తమకు వుంచలేదని నర్మగర్భంగా అంటూనే వుంటారు.

కొంతకాలం క్రితం వరకూ "మా తాతగారు ఇంత గొప్ప వారు, అంత గొప్పవారు అని చెప్పుకుంటూ వారి అడుగు జాడల్లో నడుస్తూ వచ్చేవారు. మరికొన్నాళ్ళకి తండ్రుల గొప్పతనాన్ని చెప్పుకుంటూ వారి ఆదర్శంలోనే నడిచేవారు. కాని ఈ తరం వాళ్ళు దానికి పూర్తి వ్యతిరేకంగా, నడుస్తూ తల్లిదండ్రులను విమర్శిస్తూనే వున్నారు. ఇదంతా రోజుల మహాత్మ్యం తరాల అంతరం

**హైకూలు**

(కదంబపర్వం)

వర్ణాలను
పొదుగుతోంది
తొలి వేకువ పిట్ట

తొంగలి కనురెప్పలపై
తెల్లారిన
రాత్రి

మంచు మేని మలక మీద
వెలికిరణం వాలింది- ఒంపే
ఓ శక్తధనువు

రాయిడిగా
నలిగిన పక్కలోకి
తుంటరి వేకువ


పూలు మోస్తున్న తావికి
గాలి
మత్తుగా ఊగుతూ

- సాంధ్యశ్రీ

ఎవర్నని ఏం ప్రయోజనం?

చాలా కాలం తర్వాత కొడుకూ, కోడలూ, పిల్లలూ అమెరికా నుంచి వస్తున్నారంటే జగన్నాథం గారూ, జగదాంబ ఇద్దరూ చాలా సంబరపడ్డారు. ఎంత వేగిరం చూద్దామా అని ఎదురు చూశారు. మన వంటకాలు అక్కడవాళ్లకు దొరకవని, వాళ్లకిష్టమైన వాటని ముందు నుంచే చేయడం ప్రారంభించింది. జగదాంబ చేగోడీలు, జంతికలు, మినప సున్ని వుండలు, చక్కిలాలు, ఇలా ఎన్నో చేసి వుంచింది.

ఆ రోజు వచ్చింది. ఇద్దరూ ఓపిక తెచ్చుకొని



ఎయిర్‌పోర్టుకి రెండు గంటల ముందే వెళ్ళి కూర్చున్నారు. విమానం వచ్చిన గంట సేపటికి తతంగం అంతా పూర్తి చేసుకుని కొడుకు, కోడలు, మనవడు, మనవరాలూ లాబీలోకి వచ్చారు. వీళ్లను చూసి చేతులు వూపారు. ఇద్దరి కళ్ళంటా ఆనంద భాష్పాలు వచ్చి తుడుచుకున్నారు.

అలా ఎదురుగుండానే కనబడుతున్నారు గానీ లగేజీ తీసుకోవడం ట్రాలీల మీద సర్దుకొని ఇవతలకు వచ్చే వరకూ ఒక అరగంట పట్టింది! ఆ అరగంట సేపూ ఎదురుగా చూస్తున్నా మాట్లాడలేని పరిస్థితి. ఆతృతతో ఇద్దరూ మౌనంగా వుండిపోయారు. కడకు ఎలాగయితేనేం బయటకు రాగానే అందరూ ఆప్యాయంగా కౌగిలించుకొని, పలకరించుకొని ఇంటికి వచ్చారు.

వచ్చిన దగ్గర్నుండి "టైమ్ ఛేంజి...టైమ్ ఛేంజి" అంటూ నిద్ర నిద్ర అంటూ రెండు రోజులు వరుసగా...భోజనానికి మాత్రం లేస్తూ పడుకునే వున్నారు. రెండో రోజుకి కాస్త మన లోకంలో పడ్డారు. ఆ తర్వాత చుట్టాల ఇళ్ళకీ, స్నేహితుల ఇళ్ళకీ వెళ్ళడం, వాళ్ళిచ్చిన పార్టీలతోనే రోజులు గడిచిపోయాయి. ఇంట్లో వుండడమే, తల్లిదండ్రులతో ఒక గంట గడపడమే కష్టమయిపోయింది. ఇంట్లో వున్నా కూడా ఎవరో వచ్చిన వాళ్ళని ఎంగేజ్ చేయడంతోనే సరిపోయేది. అయినా తమతో వున్నారన్న తృప్తితో సరిపెట్టుకున్నారు.

ఒక రోజు జగన్నాథం గారు ఇంటికి వచ్చేసరికి రాత్రి పది అయింది. ఆ సరికి ఇంట్లో అందరూ ఎదురెదురుగా కూర్చుని గంభీరంగా, ముభావంగా వున్నారు.

ఇంట్లో అడుగుపెట్టగానే...

"ఏం నాన్నగారూ మీకేమన్నా మతి పోయిందా? ఇంత రాత్రి వరకూ ఇంటికి రాకపోతే ఏమయ్యారో? ఏమిటో? మాకేం తెలుస్తుంది? ఇంత వరకూ తలో దారి వెళ్లి వెతికి, వెతికి మీరు కనబడక తిరిగి తిరిగి వచ్చాం! ఇంక రెండ్రోజులుంది మా ప్రయాణం! మమ్మల్ని సవ్యంగా తిరిగి వూరు వెళ్లనిస్తారా? లేదా? మేం వెంటనే వెళ్లకపోతే అక్కడ వూరుకోరు! ఎటుంచి ఏమయినా...ఎంత ఇబ్బంది?" అని కొడుకు పెద్ద పెద్ద కేకలు వేయడం ప్రారంభించాడు.

"రాక రాక వచ్చిన పిల్లలు ఇంట్లో వున్నారు కదా! అందర్నీ ఇంత హడలుకొట్టకపోతే వేళపట్టున ఇంటికి రావొద్దు! ఇంకా మీకు చెప్పేదేమిటి? మీకేం ఏదో కారణం చెబుతారు! మేమంతా ఎంత గాభరా పడ్డాం!" అని జగదాంబ



## రికమెండ్

కరిష్మా, అభిషేక్‌ల పెళ్ళి త్వరలో జరగబోతున్నందున కరిష్మా తన వద్దకు వచ్చే నిర్మాతలకు ఇక నుంచి నా స్థానంలో కరీనా నటిస్తుందని రికమెండ్ చేస్తోందట. పైగా తన అభిమాన హీరో అక్షయ్‌కుమార్‌కు కూడా కరీనా కెరీర్‌ను బాగుచేసే పనిని అప్పగించిందట. అభిషేక్‌ను కాకుండా అక్షయ్‌తో ఈమాట చెప్పడానికి కారణం ఏమిటి అనే డౌట్ వచ్చిందా? అభిషేక్‌కు తన కెరీర్‌ను బాగుచేసుకోవడమే రాలేదు. ఇక మరదలికి ఏం చేస్తాడు. ఆ విషయం కరిష్మాకు మాత్రం తెలియదా ఏం?

కూడా దెబ్బలాడింది.

అప్పుడేమన్నా వాద ప్రతివాదాలు తప్పితే మరేం ప్రయోజనం వుండదని తలవంచుకు వూరుకున్నారు జగన్నాథం గారు.

అసలు జరిగిందేమిటంటే సాయంత్రం అలవాటు ప్రకారం అలా వాకింగ్‌కి వెళ్లినపుడు దారిలో ఒక సాహితీ సమితి వారు ఇతని కోసమే వస్తూ కలిశారు. ఆ రోజున జరిగే సాహితీ సభకు అధ్యక్షత వహించాలని కోరారు. సమయాభావం వలన ముందుగా తెలియజేయలేక పోయినందుకు క్షమాపణలు చెప్పుకొని అక్కడ నుంచి అలాగే తీసుకుని వెళ్ళిపోయారు. సభ ముగిసి ఇంటికి వచ్చేటప్పుడు ఆటో మధ్యలో ఆగిపోయింది. మరో ఆటో దొరకలేదు. ఆ ఆటోనే రిపేర్ చేసి తీసుకువచ్చేసరికి ఆలస్యమయింది.

ఈ విషయం ఇంట్లో చెప్పడానికి అవకాశం లేకపోయింది. చెప్పినా సమ్మతిస్తారా? సరేనని సర్దిపెట్టుకుంటారా? ఏమీలేదు! అందుకనే మౌనం వహించి వూరుకున్నారు. వాళ్ళు వున్నన్నాళ్ళూ మళ్ళీ అలాంటి సందర్భం రాకుండా జాగ్రత్త పడ్డారు.

వెళ్ళే రోజున మళ్ళీ ఎయిర్‌పోర్టుకి వెళ్ళి 'వీడ్కోలు' చెప్పి వచ్చారు.

వాళ్ళు వున్నది వారం రోజులే అయినా అన్నాళ్ళకి వాళ్ళు వచ్చారని ఆనందించాలో, ప్రతి దానికీ విమర్శిస్తూ అవమానించిన దానికి విచారించాలో తెలియలేదు జగన్నాథం గారికి. ఒక నిరాశ, నిస్పృహ, అవమాన భారం, అతనిని కలిచివేశాయి. హృదయం అంతా భారమయిపోయింది వాళ్ళు వచ్చి వెళ్ళేక.

ఎవరితో ఏమని చెప్పుకోగలరు? అలా లోలోన కృంగిపోయారు.

వారం రోజులు అలానే గడిచిపోయాయి.

ఒకనాడు అకస్మాత్తుగా జగన్నాథం గారికి గుండెలో నొప్పి వచ్చింది. "అమ్మా" అంటూ కూలబడిపోయారు. జగదాంబకేమీ పాలు పోలేదు. ఏం చేయాలో తెలియలేదు. ఆయనను ఆ స్థితిలో వదిలి వెళ్లలేదు. ఆయన ప్రక్కనే వుండి గుండె రాస్తూ సపర్యలు చేస్తూ భయపడుతూ వుంది. ఇంతలో పక్కింటి రామారావు గారు జగన్నాథం గారితో పనుండి వచ్చి పరిస్థితి చూసి డాక్టరు గారి దగ్గరకి పరుగెత్తారు.

డాక్టరు వచ్చి చూసేసరికే జగన్నాథం గారు మరిలేరు!

అమెరికాలో వున్న కొడుక్కీ, కూతురికీ ఫోను మెసేజీలు వెళ్ళాయి. వాళ్ళు అంత దూరం నుంచి వచ్చేసరికి అన్నీ జరిగిపోయాయి. భౌతిక రూపాన్ని కూడా చూడలేకపోయారు.

"మా అబ్బాయి అమెరికాలో వున్నాడన్న గొప్ప కాని ఏమయింది ఇపుడు? సమయానికి తల కొరివి పెట్టడానికి కూడా వేరే వాళ్లే గతి అయింది. తల్లిదండ్రుల ఋణం గురించి ఆలోచన లేకుండా ఎందుకో ఈ అమెరికా పరుగులు?" అని తమ పిల్లలను అమెరికా పంపలేని అభాగ్యులు అనుకున్నారు.

"అయ్యో! ఇంకా పది రోజుల క్రిందటే లక్షలు ఖర్చు పెట్టుకొని అంత దూరం నుంచి వచ్చాం. ఈ పోయన ప్రాణం అప్పుడే పోయి వుంటే ఇంత ఖర్చూ ఇంత ఇబ్బందీ వుండేది కాదు కదా!" అని పైకి అనకపోయినా లోలోపల అనుకున్నాడు జగన్నాథం గారి సుపుత్రుడు.

అది అలా వుంచి ఇపుడు తల్లినీ ఏం చేయాలి? పాస్‌పోర్టు లేదే? వీసా లేదే! అని విచారిస్తున్న సమయంలో "నా గురించి బాధ పడకండిరా నాయనా! ఈ వయసులో దేశం కాని దేశంలో వుండలేను. నేను మీతో రాలేను! ఏదో వున్న వూరు! తల్లీతోడుగా ఇక్కడ అందరూ వున్నారు. ఇలాగే మిగిలిన రోజులు గడిపేస్తాను. ఎప్పుడో మీ నాన్నగారిలానే కన్ను మూస్తాను. అతనికే లేనిది, నాకు మాత్రం ఎందుకు? ఎవరో ఒకరు పుణ్యం కట్టుకుంటారు. అప్పుడు వచ్చినా ఒకటే రాకపోయినా ఒకటే!" అని జగదాంబ నిర్వికారంగా చెప్పేసింది. ఆ మాటలు విని పెద్ద బరువు దిగిపోయినట్టు ఊపిరి పీల్చుకున్నారు అమెరికన్ రిటర్న్డ్ పిల్లలు తిరిగి వెళ్లిపోతూ.

